ప్రకాశం జిల్లా                                                                                          తేది:29.10.2024

**MRP ధరల కంటే అధిక రేట్లకు మద్యం అమ్మినా, బెల్టు షాపులు పెట్టినా, బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసే షాపులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐ.పి.యస్ గారు,**

జిల్లా పోలీసు అధికారులు మరియు ఎక్సైజ్ అధికారులతో జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి పలు సూచనలు తెలియజేశారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక రేట్లకు మద్యం అమ్మితే ఆ షాపులను సీజ్ చేసి కేసుల నమోదు చేయాలని, జిల్లాలో బెల్ట్ షాపులపై ప్రత్యేక నిఘా పెట్టాలని, వాటికీ ఎక్కడి నుండి ఎలా  సరఫరా అవుతుందో ఆ లింక్ ను ఛేదించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మద్యం షాపులు/బార్ & రెస్టారెంట్ నిర్ణీత సమయంలోనే ఓపెన్/క్లోజ్ చేసేలా చేయాలని, నాటు సారాయి, గంజాయి, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలని, ఇతర రాష్ట్రాల అక్రమ మద్యంపై జిల్లాలో ప్రత్యేక నిఘా పెట్టాలని, మద్యం షాపు వద్ద రేట్లను డిస్ ప్లే చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, నాటుసారా/లిక్కర్ సంబంధిత పాత కేసులో ముద్దాయిలను ముందస్తుగా బైండోవర్ చేయాలని, ఎక్కువ కేసులు నమోదైతే వారిపై పిడి యాక్ట్ ప్రతిపాదనలు కూడా పంపించాలని, కేసులోని ముద్దాయిలను పట్టుకోవడానికి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని, క్షేత్రస్థాయిలో సమాచార వ్యవస్థను మెరుగుపర్చుకోవాలని,  స్థానిక పోలీసులు మరియు ఎక్సైజ్ పోలీసులు సమన్వయంతో విధులు నిర్వహించాలని, విధినిర్వహణలో అలసత్వం వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ఈ సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీ హేమంత్ నాగరాజు గారు, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి విజయ, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వరరావు, DPEO మొహిద్దీన్, ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు AES ఎర్ర వెంకట్, మార్కాపురం AES బాలయ్య, AES ఎన్ఫోర్స్మెంట్ జనార్దన్ రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ కె.వి.రాఘవేంద్ర, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, చీమకుర్తి సీఐ సుబ్బారావు, కనిగిరి సీఐ  ఖాజావలి, ఎక్సైజ్ సీఐలు మరియు ఎస్సైలు పాల్గొన్నారు.


A R DAMODHAR


PRAKASAM
POLICE



